జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న ఎస్సై అరుణ

లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ట్రెడిషనల్ డే..

తొర్రూరు, డిసెంబర్ 9: మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో శనివారం ట్రెడిషనల్ డే నిర్వహించారు. వేడుకలను ఎస్సై అరుణ ప్రారంభించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు. భారత సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమైన అన్ని పండుగలను పాటలు, నృత్యాల రూపంలో విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని పండుగలు కలిపి ఒకే రోజు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకొన్నట్లు ఉందని, విద్యార్థులంతా మన సంస్కృతి, సంప్రదాయలను కళ్లకు కట్టినట్టు చూపించారని తెలిపారు. కరోనా సమయంలో మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవో, ఎంత ఆచరణనీయమైనవో ప్రపంచానికి తెలిసిందని కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మమత, శోభ, రమ, రజని, స్వాతి, స్వామిని, అరుణ, రాధిక, రోజా, చందన, గీతూ, రామ్మూర్తి, ఓంప్రకాశ్, శ్రీనివాస్, పీఈటీలు దిలీప్, నాగలక్ష్మి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమవేశంలో మాట్లాడుతున్న బాలాజీ

రాంచంద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

దంతాలపల్లి, డిసెంబర్ 9: డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పొన్నోటి బాలాజీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నెమ్మది యాకన్న, నాయకులు ధర్మనాల రవీందర్, వీరన్న, సంపత్, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా తిరుప్పాడ సేవ

గిర్మాజీపేట, డిసెంబర్ 9: బట్టలబజార్‌లోని వేంకటేశ్వరాలయంలో కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా స్వామివారికి తిరుప్పావడసేవ (అన్నకూటోత్సవం) కార్యక్రమాన్ని ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకుడు శ్రీధరాచార్యులు, శేషాచార్యులు, శ్రీనివాసాచార్యుల వేదమంత్రోచ్ఛారణాల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పుల్లూరు అమరేందర్, కందిమల్ల రఘుప్రసాద్, నూకా వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ రవికుమార్ దంపతుల సహకారంతో నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ శ్రీనివాసాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్, రాజగోపాల్ పాల్గొన్నారు.

శ్రావణికి నగదు అందిస్తున్న సేవా తరుణి ప్రతినిధులు

అవసరార్థులకు అండగా లయన్స్ సేవా తరుణి సేవలు

తొర్రూరు, డిసెంబర్ 9: సమాజంలో అవసరార్థులు, నిరుపేదలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు వజినపల్లి శైలజ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు శ్రావణి బీఎస్సీ నర్సింగ్‌హోమ్ సత్తిపల్లిలో సీటు వచ్చింది. అక్కడికి వెళ్లి చదువుకునే స్థోమత లేదని, కానీ ఆమెకు చదువుకోవాలని ఆకాంక్ష ఉందన్నారు. తల్లి లేదని, తండ్రి చూసుకోకపోవడంతో నానమ్మ, తాత వద్ద ఉంటున్నది. విషయం తెలుసుకున్న సేవా తరుణి సభ్యులు విద్యార్థినికి రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. క్లబ్ సభ్యులు నీలిమ, రజని, జ్యోతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా ఫ్రూట్స్ డే

వేషధారణల్లో అలరించిన విద్యార్థులు

డోర్నకల్, డిసెంబర్ 9: మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండా సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో శనివారం ఫ్రూట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఫ్రూట్స్ అలంకరించారు. అనంతరం ఫ్రూట్స్ వల్ల ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు హేమలత, భారతి, వసంత, మౌనిక, రాజా తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : ఫ్రూట్ డేలో పాల్గొన్న గీతాంజలి పాఠశాల విద్యార్థులు

గీతాంజలి పాఠశాలలో..

మహబూబాబాద్ రూరల్ : సీజనల్‌గా వచ్చే పండ్లను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని గీతాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ కే రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో విద్యార్థులు వరల్డ్ ఫ్రూట్స్ డే ఘనంగా నిర్వహించారు. మనిషి ఆహార అలవాట్లలో ఫ్రూట్స్ ప్రధానమైనవని, ప్రతి రోజూ పండ్లను తినే అలవాటు చేసుకుంటే మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజుల, మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డోర్నకల్: ఫ్రూట్స్ డేలో పాల్గొన్న విద్యార్థులు

17 నుంచి ధనుర్మాసోత్సవాలు

నర్సంపేట, డిసెంబర్ 9: పట్టణంలోని వెంకటేశ్వరాలయంలో ఈ నెల 17 నుంచి ధనుర్మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 5 గంటలకు ఆలయంలో తిరుప్పావై సేవాకలం ప్రారంభమై.. 14 జనవరి వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. 23న ఉదయం 5 గంటలకు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం ఉంటుందన్నారు. 8న సహస్ర దీపాలంకరణ, 11న కూడారై మహోత్సవం, 14న గోదా రంగనాయకస్వామి కల్యాణం ఉంటుందన్నారు.

దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పించాలి

శాయంపేట/నర్సంపేట, డిసెంబర్ 9: రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ మున్నా కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శనివారం ట్విట్ చేశారు. ప్రభుత్వం మహిళలకు కల్పించిన విధంగానే దివ్యాంగులకు కూడా అన్ని రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

రైలుపై యుద్ధ ట్యాంకర్లు

ఆసక్తిగా తిలకించిన ప్రయాణికులు

కేసముద్రం, డిసెంబర్ 9: కాజీపేట– డోర్నకల్ జంక్షన్ల మధ్య ఉన్న కేసముద్రం రైల్వే స్టేషన్‌లో ఆర్మీకి సంబంధించిన యుద్ధ ట్యాంకర్లు, డీసీఎంలు, తవేరా వాహనాలు గూడ్స్ రైలులో విజయవాడ వైపు రైలుపై వెళ్లాయి. రైలు కాసేపు కేసముద్రం రైల్వే స్టేషన్‌లో నిలిచింది. దీంతో ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

తొర్రూరు: పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కేసముద్రం, డిసెంబర్ 9: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, పీసీసీ సభ్యుడు జీ దస్రూనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డోర్నకల్: మున్సిపాలిటీలోని గాంధీ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమీర్ జైన్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

బయ్యారం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం, గంధంపల్లి బస్టాండ్ సెంటర్‌లో పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు జరిపారు. పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌నాయక్, ముల్కురి వీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎన్ శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గార్ల: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గార్ల: మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వీ దుర్గాప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జినుకల రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బొబ్బ సోమిరెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి: మండలంలోని చిన్ననాగారంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు తుమ్మనపల్లి సతీశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మీఠాయిలు పంచిపెట్టారు. సీనియర్ నాయకులు బైరు అశోక్‌గౌడ్, దాసరి ప్రకాశ్,వైదుగుల కుమార్‌రెడ్డి, కొమురు మల్లు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల నాయకుడు పొన్నోటి బాలాజీ, ఎంపీటీసీ యాకన్న, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. సోనియా గాంధీ తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలా కట్టుబడి ఉందన్నారు. పార్టీ నాయకులు రంగు మురళి, తోటకూరి శ్రీనివాస్, చిలుక దేవేంద్ర పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, విశ్రాంతి భవనంలో వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కమలాకర్, కృష్ణారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలో పార్టీ నాయకులు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం కేక్ కట్‌చేశారు. జిల్లా నాయకులు మాధవపెద్ది రమేశ్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వీ కొమ్మాలు, పాల్గొన్నారు.

తొర్రూరు: కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, ఎన్ గజానంద్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.